అక్టోబర్ 7, 2004

15 అశ్విని 1926 (శా)

ఆర్‌బిఐ/2004-05/213

సిఓడిటి నెం. 15.02.001/హెచ్.3484-3520/2004-05

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండ్

అసోసియేట్ బ్యాంక్స్ మరియు

15 ప్రభుత్వరంగ బ్యాంకుల

ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌లకు

ఆర్యా

**సీనియర్ సిటిజన్స్‌సేవింగ్స్ పథకం 2004**

**ప్రభుత్వరంగ బ్యాంకుల ద్వారా కార్యకలాపాలు**

**(సీసిసేప / ఎస్‌సిఎస్‌ఎస్)**

ప్రభుత్వం 2.8.2004న ప్రకటన ద్వారా (నెం. జిఎస్ఆర్ 490(ఇ) 2.8.2004) **సీసిసేప/ఎస్‌సిఎస్‌ఎస్‌ను** పోస్టాఫీస్ ద్వారా కల్పించింది. భారత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల అన్ని శాఖల ద్వారా **పిపిఎఫ్‌పథకం,1968** కార్యకలాపాలు నిర్వహించే శాఖలన్నింటి ద్వారా (కార్యాలయ మెమోరాండం నెం. 2-8/2004 ఎన్ఎస్ తే 30.9.04) విస్తరించింది. పై పథకం కార్యకలాపాలను ఏజెన్సీ బ్యాంకులు పిపిఎఫ్ పథకం 1968 ల రీతిలోనే కొనసాగిస్తాయి. 2.8.2004 నాటి ప్రకటన 10 ప్రతులను, 30.9.2004 నాటి ప్రకటన ఒక ప్రతిని సమాచారం తగిన చర్యకోసం జత చేస్తున్నాం.

2. ఈ పథకం కార్యకలాపాలకు భారత ప్రభుత్వం 30.9.2004 నాటి కార్యాలయ మెమోరాండంలో ఈ పద్ధతులు నిర్దేశించింది.

ఎ) ప్రమాణీకృత ఏజన్సీవిధానం (ఏఏవి/ఎస్ఎఎస్)లో పనిచేసే చిన్న మొత్తాల ఏజంట్లు ఈ పథకంలోని డిపాజిట్ల సేకరణకు అర్హులు. వీరికి డిపాజిట్‌కు @ 0.5 % (సగం శాతం) కమీషన్ ఏజంట్లకు చెల్లిస్తారు. పిపిఎఫ్ ఏజంట్లకు వనరు కమీషన్ చెల్లింపు విధానం ప్రకారం అనుసరించి 10.2.2004 మెమోరాండం (నెం.18/5/99-ఎన్ఎస్-II), ఆర్థిక మంత్రిత్వశాఖ, ఆర్థిక వ్యవహారాల విభాగం, భారత ప్రభుత్వం 20.5.04 ప్రకారం **సీసిసేప** లో ఏజంట్లుగా డిపాజిట్లు సేకరించవచ్చు. ప్రఏ/ఎస్ఎఎస్ ఏజంట్లు కూడా పదవీ విరమణ చేసి ఉద్యోగుల డిపాజిట్ పథకాల కింద డిపాజిట్లు సేకరిస్తున్నారు.

బి) ఈ పథకంలోని వివిధ లావాదేవీల ఖాతా విధానాలు ఇంకా తుదిదశలో ఉన్నాయి. ఈ విషయం వాయిదాలో ఉంచి, ఈ పథకంలోని లావాదేవీలను ఈ విధంగా వర్గీకరించారు.

(i) **డిపాజిట్లు మరియు అసలు మొత్తం విత్‌డ్రాః** మేజర్ హెడ్ 8001-జాతీయ పొదుపు డిపాజిట్లుః 00.103-స్థిర, కాలపరిమితి డిపాజిట్లు

(ii) **డిపాజిటర్లకు వడ్డీ చెల్లింపులుః** మేజర్ హెడ్ః 8008- జాతీయ పొదుపు నిధి ఆదాయం, వ్యయంః అవి - చెల్లింపు దార్లకు వడ్డీ చెల్లింపులు ః 101-జాతీయ పొదుపు డిపాజిట్లమీద వడ్డీ.

(iii) ఏజంట్లకు కమీషన్ చెల్లింపులుః మేజర్ హెడ్ః 8008- జాతీయ చిన్న మొత్తాల నిధిఆదాయం వ్యయంః 03-యాజమాన్య వ్యయం 103- ఏజంట్ల కమిషన్ చెల్లింపు ః 02- బ్యాంకుల కమిషన్ చెల్లింపు ః 01-ఎస్ఏఎస్/ప్రఏవిలకు కమీషన్ చెల్లింపు ః 50-ఇతర చార్జీలు

సి) మీ అధికృత శాఖల వారిని **సీసిసేప 2004** అమలు తీరుతెన్నుల గరించి తెలుసుకొని ఉండమని కోరుతున్నాం. అలాగే వారు కావలసిన స్టేషనరీ వస్తువులతో సిద్ధంగా ఉండాలి. భారత ప్రభుత్వం ప్రభుత్వరంగ బ్యాంకుల ద్వారా ఈ పథకాన్ని 1.11.2004 నుంచి ఆరంభించాలన్న ఉత్సాహంతో ఉంది. మీరు తక్షణ చర్యలు చేపట్టి **సీసిసేప 2004** మృదుకార్యకలాపాలతో విజయవంతంగా నిర్వహించండని కోరుతున్నాం.

3. ప్రభుత్వరంగ బ్యాంకులు పాటించాల్సిన అకౌంటింగ్ పద్ధతి, నివేదించాల్సిన విధానం మీ సమాచారం తగిన చర్యకోసం అనుబంధం-1 లో జతచేస్తున్నాం. **సీసిసేప 2004 ప్రాధాన్యాంశాలను సమాచారం, తగిన చర్యకోసం అనుబంధం**-2లో జతచేస్తున్నాం.

4. పై అంశాలను దృష్టిలో ఉంచుకొని మీరు మీ ప్రాంతీయ/విభాగ శాఖాకార్యాలయాలకు సముచిత సూచనలు ఇవ్వండి. వారిని మీ సలహాకోరమనండి. మీరు కూడా మీ అధికృత శాఖలను సీసిసేప 2004 కింద డిపాజిట్లు స్వీకరించమనండి అయితే ఇది 1.11.2004 కు ముందు కాకుండా, తరవాత నుంచి ఆరంభించమనండి.

5. దయచేసి అందిందని తెలియజేయండి.

జతపరిచిందిః పైన సూచించినవి.

మీ విధేయుడు

**(బి.బి.సంగ్మా)**

జనరల్ మేనేజర్

-----------------------------------------------------------

## సీనియర్ సిటిజన్స్‌సేవింగ్స్ పథకం-2004

**అనుబంధం-1**

1) **పాల్గొనే బ్యాంకులు** - ప్రభుత్వరంగ బ్యాంకుల అన్ని అధికృత శాఖల ద్వారా ఈ పథకం కొనసాగించాలని నిర్ణయించారు. ఈ శాఖలలో పిపిఎఫ్ పథకం 1968 కార్యకలాపాలూ కొనసాగుతుంటాయి.

**2) నిధుల బదిలీ, నివేదించే, అకౌంటింగ్ పద్ధతి**

ఎ) **సీసిసేప-2004** కింద వచ్చే నిధులను ప్రభుత్వరంగ బ్యాంకులు రోజువారీ పద్ధతిన నాగపూర్‌లోని లింక్ విభాగంలో విస్తృత విధానంలో నాగపూర్‌లోని ఆర్‌బిఐ-కేంద్ర ఖాతాల సెక్షన్-ప్రభుత్వ ఖాతాకి జమగా చెల్లిస్తారు. ప్రస్తుత విధానం ప్రకారం మూడు రోజులు దాటి ప్రభుత్వ ఖాతాకు చెల్లిస్తే అందుకొనే రోజుకు కూపన్ రేటున దండనరేటు వసూలు చేస్తారు.

బి) ఏజెన్సీ బ్యాంకులు దిగువ నివేదిక విధానం పాటించాలి.

(i) ఎస్‌బిఐ అధీకృత శాఖలు **సీసిసేప-2004** సంబంధించి కార్యకలాపాలను నేరుగా కానీ లేదా వారి నోడల్ శాఖల ద్వారా జిఎడి నవీ ముంబయ్‌కి నివేదిస్తారు.వారు **శాఖలవారీ, రాష్ట్రాలవారీ** సమాచార సమగ్రీకరణను నిధుల సమన్వయానికి సిఎఎస్ నాగపూర్‌కు పంపుతారు. **సీసిసేప-2004** సంబంధించి లావాదేవీల చివరి రికార్డు నిర్మాణాన్ని కేంద్ర అకౌంటింగ్ సెక్షన్ నాగపూర్ నుంచి పొందవచ్చు.

(ii) ప్రభుత్వ రంగ బ్యాంకులు, సహాయక బ్యాంకుల అధీకృత శాఖలు **నేరుగా కానీ లేదా నోడల్ శాఖల ద్వారా కానీ** ఈ పథకం లావాదేవీలను వారి **లింక్ విభాగం నాగపూర్**కు పంపుతాయి.

(iii) సహాయక లింక్ విభాగాలు, ప్రభుత్వరంగ బ్యాంకులు నాగపూర్‌లో **ఈ పథకం లావాదేవీలను శాఖలవారీ,** రాష్ట్రాల వారీగా సమగ్రీకరించి నివేదికలను రోజువారీగా సిఎఎస్ నాగపూర్‌కు పంపి సిఎఎస్ నాగపూర్‌తో నిధుల సమన్వయం చేస్తాయి. సిఎఎస్ నాగపూర్ నుంచి **సీసిసేప-2004** సంబంధించి చివరి రికార్డు నిర్మాణం లావాదేవీ నివేదికలను పొందవచ్చు.

(iv) ఎస్‌బిఐ-నోడల్ శాఖలు జిల్లాస్థాయిలో సహాయక, ప్రభుత్వరంగ బ్యాంకుల నివేదికలను **అంగీకరించవు. సీసిసేప-2004 ఖాతా లావాదేవీల నిధుల సమన్వయం చేయవు.**

(v) సహాయక బ్యాంకులు, ప్రభుత్వ రంగ బ్యాంకులు **సీసిసేప-2004** లావాదేవీల నివేదికలు ఆర్‌బిఐ కార్యాలయాలు-అహ్మదాబాదు, బెంగుళూరు, భువనేశ్వర్,

కొల్‌కత్తా, గౌహతి, హైదరాబాద్, జైపూర్, కాన్‌పూర్, చెన్నై, ముంబయి, నాగపూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురం-అంగీకరించవు.

3.ఏజెన్సీ బ్యాంకుల లింక్ విభాగాలు నాగపూర్/ఎస్‌బిఐ జిఎడి, నవీముంబయ్ వారు నెలసరి స్టేట్‌మెంట్‌ను న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ, ఆర్థిక వ్యవహారాల విభాగం, ప్రధాన అకౌంట్స్ అధికారికి, ఈ విభాగానికి నెలలో మొదటివారంలో సమర్పించాలి.

---

## సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ పథకం-2004

**అనుబంధం-2**

| | |
|---|---|
| పథకం కాలపరిమితి | 5 సం॥లు. మరో 3 సం॥లు పొడిగించవచ్చు. |
| వడ్డీ రేటు | 9 శాతం ఏడాదికి |
| వడ్డీ రేటు లెక్కింపు | మూడు నెలలకు |
| పన్ను లెక్కింపు | వడ్డీకి పూర్తిగా పన్ను విధిస్తారు |
| పెట్టుబడి | రూ. వెయ్యి గుణకాల లో |
| గరిష్ఠ పెట్టుబడి పరిమితి | రూ. 15 లక్షలు |
| కనీస అర్హత వయస్సు | 60 సం॥లు (స్వచ్ఛంద, ప్రత్యేక స్వచ్ఛంద పథకాలలో పదవీవిరమణ చేసినవారికి 55 సం॥లు) |
| పరిపక్వ పూర్వకంగా చెల్లింపు కోరుకుంటే | పెట్టుబడి పెట్టిన ఏడాది తరవాత - అపరాధ రుసుముతో |
| బదిలీ అంశం | లభ్యంకాదు |
| వ్యాపారత్వం | లభ్యంకాదు |
| నామినేషన్ ఫెసిలిటి | లభ్యం |
| పెట్టుబడితీరు | సాధారణంగా ఏకంగా / సంయుక్తంగా దంపతులు మాత్రమే ఖాతాలను ప్రయోజనకర్తలతో కలిపి తెరవచ్చు. |
| దరఖాస్తులు లభించేచోటు | పోస్టాఫీసులలో, ప్రభుత్వరంగ బ్యాంకుల అధీకృత శాఖలలో |